
# కాపలా కూలోడు



(గత సంచిక తరువాయి)

కోరెక్కలు కోరలు చాచినప్పుడు మురుగు కాల్వలలో దొర్లాడినా. ఎన్నో ప్రక్క సందుల్లో దూరినా. అయ్యోరు పెండ్లి చేస్తానన్నాడు. నాకిష్టం కాలా. భార్య. బిడ్డలు చచ్చినాక. పదిహేను సంవత్సరాలు ఎన్నో కాంట్రాక్టర్ల దగ్గర ఉండా. ఎంతో జీవితం చూసిన. చెమటోడ్చే ఓళ్ళను చూసిన. చెమటలో చచ్చిపోయినోళ్ళను చూసిన. సరయిన తిండి దొరక్క తరిగిపోయిన శరీరాలు చూసిన. నీతి నిజాయితీలకి పట్టుకు వ్రేలాడే ఆఫీసర్లని చూసిన. డబ్బుకు తోకాడించే మనుషుల్ని చూసిన. ఎన్నో ముఖాలు జడ్డుగా. తారు డబ్బాల్లాగా. పచ్చని మొక్కల్లాగా. సూర్యుడిలాగా. చంద్రుడిలాగా. రాత్రి చీకటిలాగా. పగలు వెల్తురులాగా. పువ్వుల్లాగా. పండుల్లాగా. వెగటుగా. అసహ్యంగా. జాలిగా. ఓరగా. ఏడుస్తూ. నవ్వుతూ ఎన్నెన్నో చూసిన. ఒక్కొక్క రోజు ఉదయాన్నే- "సార్ ఈ రోజు నేను పని చెయ్య. నాకు ఊళ్ళో పనుందాది" అనేవాడిని. ఆరోజంతా ఊరు గస్తీయే. ఉదయం మొదలు సాయంత్రం వరకూ తిరుగుడే తిరుగుడు. ఉదయం ఊరు చూస్తాఉంటే ఒక్కోరోజు నాకు దిగులేసేది. ఎవడి ముఖం చూసినా ఏదో ఎప్పుడో దోచుకుంటాడన్నంత భయంగా ఉండేది. అందరూ ఏదో పనికోసం పరిగెత్తుతుండే వాళ్ళు ఒక్క బిచ్చగాళ్ళు. సోమరిపోతులు తప్పా. అయినా యింతమంది ఆకలిచావులు ఎందుకు చస్తున్నారో అర్థమయ్యేది. పని చేసినా వచ్చేది లేక యిచ్చేది చాలక చస్తున్నారనేది ఎప్పుడో అర్థమయింది. ఆ రద్దీ. సినిమా హాళ్ళ దగ్గర కొట్లాట. రాజకీయాలు మాట్లాడుకుంటా చంపుకోటం. కొళాయినీళ్ళ దగ్గర కోర్టు కేసు. అడవి కట్టెలు కొట్టుకున్నాడి దగ్గర పుచ్చుకునే లంచాలు ఎన్నో నాబుర్రలోకి చేరేవి. రాత్రిళ్ళు నిద్ర కునుకురాదు. కాపలా వాడ్ననేమో. దోమలు తోడుండేవి.

చంద్రుడు అప్పుడప్పుడూ రాత్రంతా నాతో కలిసి ఏడుస్తా ఉండేవాడు. అలలు అలలుగా జ్ఞాపకాలు గింగిరాలు కొట్టేవి. బ్రతుకంటే ఏమిటో అంతుపట్టేది కాదు. ఒక్కసారి ఎందుకు దేవుడ్ని తలచుకోవాలో అర్థమయ్యేది కాదు. అయ్యోరిని సార్ అని ఎందుకంటున్నాను. ఒక్కోసారి ప్రశ్నగా మిగిలేది.

యింకలే కూడుతిందాం. చెంగున లేచి వత్తు కంచం కడిగాడు. నా నరాలు ఏ అవస్థలో ఉన్నాయో నాకు తెలియలా. నేను కొన్ని జీవితాల సారాన్ని తాగుతున్నట్లుగా అనిపించింది నా మెదడుకి. కాని ముసలోడు నాతో సంబంధం లేనట్లు కంచంలో అన్నం, సాంబారు పోశాడు. తను ఒక టిఫిన్ మూతలో పెట్టుకున్నాడు. కూర్చొని అన్నం కలుపుకుంటున్నాడు. నేను లేచి వెళ్ళి కూర్చున్నాను. ముసలోడి ముఖంలోకి చూశాను. ఏ భావమూ లేదూ. బాధా లేదు. బరువూ లేదు. సంతోషము లేదూ. తినే కార్యక్రమంలో సాగిపోతున్నాడు నిదానంగా. సమయం 9-30 అయినట్లుంది. కడుపు కొద్దిగా వెల్తిగా ఉన్నట్లు ఉంది. అన్నం బాగానే తింటున్నాను. సాంబార్ ఫరవాలేదు. గుడిసెలోని గుంజ గాలికి కిర్రుకిర్రు అంటోంది. కిరసనాయిల్ పోసిన సీసాబుడ్డి వెల్తురు గాలికి గిలగిలా తన్నుకుంటోంది. అయినా ఆరేటట్టు లేదు. కాలవగట్టు మీద ఉంది గుడిసె. కాలవలో నీళ్ళు సింపాదిగా పోతున్నాయి. గుడిసెకావటంతో వెచ్చగా ఉన్నట్లుంది. అయినా నన్ను చలి కొరుకుతూనే ఉంది. ముసలోడు చలిని కొరికేటట్లుగా ఉన్నాడు. ఊరికి దూరంగా అక్కడక్కడ విసిరేసినట్లున్నాయి ఈ గుడిసెలు. పోరంబోకు స్థలం అని చెప్పాడు ముసలోడు.

"అన్నంలో నీళ్ళు వేసి ఉల్లిపాయి యిచ్చేనా?" ప్రశ్న.

"ఊ" అన్నాను.

తింటున్నాను. ఆహారాన్ని తింటున్నాను. ఈ దేశం శ్రామికులకి. కర్షకులకి. కష్టపడే జీవులకూఅందిస్తున్న పౌష్టికాహారాన్నే తింటున్నాను. బ్రతుకుని యింత ముళ్ళకంచె మీదగా నడపటం అలవాటు చేసిన మేధావులకి ఒకసారి మెదడులో నమస్కరించాను. జ్ఞానమేమిటో తెలియకుండా సమాజాన్ని పెంచిన మహామహులకు ఒక్కసారి నా రక్తనాళాలను త్రెంపి రక్తాభిషేకం చేశాను ఆక్షణంలో. ముసలోడు అన్నంనీళ్ళు త్రాగి క్రింద మెతుకులు ఏరి కడుక్కున్నాడు చెయ్య. అప్పుడు చూశాడు నా వంక.

ఏదయితే ఏం మళ్ళీ నులక మక్కకి చేరాం. నన్ను చలివేధిస్తొన్నది. ముసలోడు దుప్పటి దండెంమీదది పీక చుట్టూ కప్పుకొని పీఠం వేశాను. ముసలోడు బీడీ వెలిగించి దమ్ములాగాడు. నాకూ బీడీ తాగుదామని నాలిక పీకింది. అయినా వారించాను. ముసలోడు మీసాలు సవరించి గడ్డం నిమురుకున్నాడు. కళ్ళు మిణుకు మిణుకు మంటున్నాయి.

యస్. ప్రసాద్ రెడ్డి

అట్టా అయోమయ స్థితిలో జీవితం సాగిస్తూ ఉండా. అప్పటికి నా వయసు 40 సంవత్సరాలకి చేరింది. మళ్ళీ ఓనరు నా భార్యా పిల్లల్ని పొగొట్టుకున్న అడవిని నరికే పని బట్టిండు నా గుండెలు బరువెక్కాయి. జ్ఞాపకాలు వెంటపడతాయేమోనని భయపడ్డా. అయినా ఆ బాధ గాథలలోకీ ఆనందం చవి చూద్దామని నా వెనక గుడిసె ఉండే చేపే గుడిసె వేసినే. పనసమాను యిప్పటికీ అక్కడక్కడ కాలిన గాయాలలో ఆ నాటి గుర్తు చిహ్నంగా నిలబడే ఉంది. గుబుర్ల చిగుర్లతో పచ్చగా యింకా నా కోసం బ్రతికీ ఉంది, అది నా మనసులో గతం ఊసులాడుతూ ఉండేది. అడవి చేరినాక నా బాధ వారుతోడై సాగుతా ఉండేది. అయినా ఆ అనుభవలో ఉండే అనుభూతి నన్ను సేద తీర్చింది. పని సాగి పోతా ఉంది. బ్రతుకు గడిచి పోతా ఉంది, వెనక మేము అడవి నరికినప్పుడు ఉన్న ఇంజనీరు పెద్ద ఇంజనీరు అయిండని ఆయన ఈడకి పనిచూట్టానికి వత్తన్నడని అయ్యోరు పార్టీ చెయ్యాలని చెప్పిండు, అన్ని ఏర్పాట్లు జరిగాయి వచ్చిండు యింజనీరు. గుడిసెలో జోరుగా పార్టీ సాగుతోంది. ఆయ్యోరి కారులో ఒక అమ్మడు దిగింది, త్రాగుడు మతి మీరి పోయింది. ఏవేవో మాటలు సాగుతుండయ్. నేను పనసమాను క్రింద ఒదిగి కూచున్నా—లోపట్నుంచి మాటలు వినబత్తున్నాయ్—

"ఒరేయ్ బ్రదర్ ఆ రోజు దీపావళి రోజు ఈ కాపలా కూలోడి పెళ్ళాం ఏం అనుభవం రా"

"అరేయ్ అరవకు వాడు ఈడే ఏడో ఉంటాడు అయినా ఎప్పటి అనుభవం అప్పుడే మర్చి పోవాల్రా. క్రొత్త రుచిని ముందు పెట్టుకొని పాతరుచులెందుకురా"

"కాని ఒరేయ్ మనం అనుభవించాం గదా అది కిరసనాయిలు పోసుకొని ఎందుకు చచ్చిందిరా అది చచ్చింది సరే పిల్లల్ని కూడా ఎందుకు మంటల్లో కాల్చి చంపిందిరా అది నాకు యిప్పటికీ అర్థం కాలేదురా"

"పతివ్రతా శిరోమణి మానం పోయింది గదా ఇంతలావు కాపలా కూలోడికి భార్యగా ఉండలేక చచ్చిఉంటదిరా అయినా పిల్లల్ని ఎందుకు చంపించిరా? ఈ వెధవల సంసారాలు మనం బతికించాల. వీళ్ళ పెళ్ళాలు మాత్రం మన పెళ్ళాలు కాదంట్రా.

అంతే నాలోని కోడెత్రాచు పడగవిప్పి బుసలుకొట్టింది.

అంటే ఈ నా కొడుకులు చంపారు నా పెళ్ళాం, పిల్లల్ని. నా బ్రతుకుని నిప్పుల కుంపటి చేసింది ఈ నా కొడుకులే నా కళ్ల అగ్నిగోళాలయాలు నా కండ బిగుసుకుంది పౌలుగు అందుకున్నా, కాలు ముందుకేశా. పనస చెట్టు నా రొమ్ముమీద గుద్దుకొంది. నన్ను చూడు అన్నట్లు దాని ఒంటినిండా గాయాలు. నాలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఈ వెధవల కళ్ళముందే వీళ్ళ గుండెల్లో పౌలుగు దించుతా. అవును వీళ్ళ రక్తంతో స్నానం చెయ్యాల. వీళ్ళ రక్తంతో స్నానం చెయ్యాల. నన్ను నేను నిలదొక్కుకున్నా. దాటుకు పోయి కుళ్ళి కుళ్ళి ఏడ్చా. ఈ వెధవలకి ఏం తెలుసు పేదోడి పెళ్ళాం మానం విలువ. నువ్వు పిల్లల్ని కూడా ఎందుకు చంపావో ఈ వెధవలకి ఎట్టా తెలుత్తదే. ఈ వెధవలు చదివిన చదువులో ఈ నీతిచెప్పలే. బ్రతుకు అనే చదువు వీళ్ళకి తెలవద్దే. మళ్లా వాళ్ళు కూడా కాపలా కూలోళ్ళవుతారు వాళ్ళ పెళ్లాల గతికూడా యింతిఅయిద్దని అట్టా కాకూడదని నువ్వు చంపి ఉంటావే నాకు తెలుసు చిన్నారి నువ్వు చేసింది మంచి పనేనే. ఇంత విశ్వాసంగా ఉన్న మన కుటుంబాన్ని ఆ ఓనరు నా కొడుకు ఏమన్నాడో విన్నావంటే నాలాంటి కాపలా కూలోడి పెళ్ళాలంతా వాళ్ళ పెళ్లాలేనంటే. అవునే డబ్బున్న నా కొడుకు అంటాడే వాడు చెల్లించుకుంటాడే. మన కష్టంతో వాడికి కట్టలు కట్టలు సంపాయించి పెట్టాం గదే. వాడు అంతకంటే ఏమంటాడే. వాడి క్రొవ్వు పెరగడానికి మనం కూడా కారణమే. అయినా కానీ నా కొడుకుని కండ కండా చీలుస్తా. విశ్వాసం ఎంతవుందో మనలో ప్రతీకారం అంతే వుంది. బతకటం కోసం ఎంత తక్కువగా బతికామో అవసరమయితే ఆ బతుకుకోసం తాడో పేడో తేల్చుకుంటా. అని ఎన్నో రకాల ఏడ్చిన. తెల్లారింది. ముహూర్తం పెట్టిన దీపావళికి. నాలో వర్షించిన చీకటే ఈ వెధవల గుండెల్లో వర్షించాల. రోజులు లెక్కిస్తుండా. ప్లాను తయారు చేస్తున్నా మీసం పెంచిన, హుషారుగా ఉంటున్నా. దీవాళి ముంచు కొస్తానే ఉంది. ఆయుధాలు సంసిద్ధం చేసిన. ఆలొచించిన. ఇంక నా జీవితంలో సాధించాల్సింది ఏదయినా ఉందా అని. అన్నీ కోల్పోయిన నాకు ప్రతీకారం తీర్చుకోవటమే అంతిమ కోరిక అనిపించింది. నాలో యింక పిరికికి తావు లేదు. నేను చెయ్యాల్సినపని చెయ్యటమే మిగిలి ఉంది. చేసేస్తా. దీపావళి రేపనగా ఈ రోజు రేయి నిద్ర కంటికిలేదు. నా కళ్ళముందు రేపు నేను చెయ్యబోయే కార్యక్రమం కదలాడతా ఉంది. తెల్లారతానే లేచిన. వాగులో



తలస్నానం మాడిన. నా బుదతలు గుర్తొచ్చిరి. నా చిన్నారి నా కళ్ళముందు తొంగిచూసింది. ముందుగా ఆయ్యోరి యిల్లు చేరిన. అప్పటికి సమయం మధ్యాహ్నం కావస్తాంది. 'సార్, యింజనీరు సార్ భార్యతో సహా అడవిలో దీపావళికి ఉండాలనిపించిందని వచ్చి మన గుడిసెలో ఉండారు. మిమ్మల్ని అమ్మగారితో సహా రమ్మన్నరు' అన్న. అంతే నిముషాల్లో విందు. మందు. మనవలు, మనమరాళ్ళతో సహా కారు బయలుదేరింది అడవికి. నేను వెనక వస్తానంటి: ఇంజనీరు యిల్లు జేరా. అక్కడ 'సార్ మిమ్మల్ని అమ్మగారితో

సహా అడవికి రమ్మన్నర'ని చెప్పిన. జీపులో ఆయన బయలుదేరిండు సరంజామాతో. మన్ను మల, మనుమరాళ్ళతో. అప్పుడు సమయం సాయంత్రం ఐదు అయింది. పట్నంలో మందు బాటిల్ కొన్నా. చిన్నగ నడుస్తాఉండా. అడవి దారి. అలవాటయిన దారి. అదే తీసుకెళ్తా ఉంది రెండు కాళ్ళని. మనసు ఎన్నో విధాలక్షపోతా ఉంది. గుడిసె దగ్గరయింది. అందరూ ఆనందంలో ఉన్నారు. పిల్లలు టపాసులు కాలుత్తున్నారు. అమ్మగార్లు కుబుర్లలో ఉన్నారు. అయ్యగార్లు మందు కొడతన్నారు. పులిలా దూకి యిద్దర్నీ ఒడిసి పట్టాను. అంతే తాడుతో పనస మాన్నుకి కట్టిన. కేకలు. పిల్లల అరుపులు. అమ్మగార్లని గదిలోకి తరిమిన. అనుభవించాన్ను కసిగా. గుడిసెకి నిప్పు అంటించాను. పిల్లలు పరుగెత్తుతున్నారు. నాలో ఆవేశం భీకరాకారం దాల్చింది. పిల్లలందర్ని మంటల్లో విసిరాను. అయ్యగార్ల కేకలు. 'ఏమిరా నీకు పిచ్చెక్కిందా' అని. బరిసె అందుకున్నా. 'నా కొడకల్లారా నా పెళ్ళాం, పిల్లలు చచ్చిన రోజు గుర్తుందా' పోటు మీద పోటు. విసిరిన మంటల్లోకి రెండు శవాలని. కాలుతున్నాయి పది దేహాలు. గుడిసె. పనసమాను కూడా నా గుండె శాంతిని అప్పుడు చూసింది అడవి దారిని పట్టాను.

కూలి చేస్తూ జీవితం సాగిస్తుండా. నేను కూడా ఆ అగ్గిలోపడి చచ్చానని ఈ దేశం అనుకుంటూ ఉంది. అది అగ్ని ప్రమాదం అని ఈ ప్రజలంతా ఊహించుకున్నారు. ఒక మూగజీవి ప్రతీకారవాంఛ అని ఎవరికీ తెలియదు. ఇప్పుడు ఈ కూలిలో మురికి కూపపు కొన్ని బ్రతుకులకు కూడు ఏస్తన్నా." బీడీ ఎలిగించాడు ముసలాడు. కండ్లు కొద్దిగా ఎర్రబారి ఉన్నాయి. సమయం గం. 11.00 అయినట్లుండి.

'నేను వెళ్తాను' అన్నాను.

సమాధానం లేదు.

మెల్లగా బయలుదేరాను.

ఎక్కడో టేప్‌రికార్డర్ పాడుతోంది.

'ఎంత చీకటి కాల్చెనా? యింత చల్లని తారక!'

అవును, నా కలా బరువుగా అనిపించింది ఎదురుగా కొండ మంచుని ముసుగుతన్ని పడుకొని ఉంది. రోడ్డు తడితడిగా ఉంది, నా పయనం ముందుకు సాగిపోతాఉంది. చుక్క మెరుగుతా ఉంది. మలుపు తిరిగి కాంతి లావా మోస్తూన్న కాంతి మొక్కల క్రింద నడుచుకుంటూ పోతున్నాను. అప్రయత్నంగా 'కావలా కూలోడు' అని నా పెదాలు శబ్దించాయి. ❋




ఇంకా
గుక్కపట్టి ఏడుస్తూనే ఉన్నాం మేం
కన్నీళ్ళను చెక్కిళ్ళకు పులుముకునీ
ఎడారి గొంతుక తడుపుకునీ-
రెక్కలూ, రెప్పలూ విప్పక మునుపే
తల్లి ఒడి దూరమైంది
మతం మమల్నపుడపుడు-
తూటాలతో పరామర్శిస్తోనే ఉంది
ప్రయోజనాన్ని నీతో నేర్చుకున్న రాజకీయం
నీతోనే వెళ్ళిపోయింది
నీ తదనంతరం
ఖాదీశాన్సర్ పట్టిన దేశమాత ఒడిలో
ఎండిన స్తనాలు పీలుస్తున్న
పసికందులం-
మా రాజులేమో
ఇంకా అమ్మచేయి వదలని అంధులు
అందరికీ ఒకే అమ్మ

మాకు మాత్రం ఇద్దరు అమ్మలు
కత్తి పదును
తుపాకి తూట
మతం హజం
అనురాగాన్ని చంపలేవు
అమ్మలకు మృత్యువు రాదు
ఏలోకాన
నా సోదరులకు గోరుముద్దల రుచిచెబుతున్నావో
మా నరాల్లో నీ ఆత్మ ప్రవహిస్తోంది-
నీ మాట మా గుండెల్లో లయిస్తోంది-
ఎద నిండిన విషాదం
వరదమై జలదమై కురిసే మేఘమై
నిను తాకేంతవరకూ-
నువు పరుగు పరుగున వచ్చేంత వరకూ
మేం-
గుక్క పట్టి ఏడుస్తూనే ఉంటాం